RNI NO.TELTEL/2023/90455

మన ప్రజాప్రతినిధి
దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 2 సంచిక : 156 మంగళవారం ఏప్రిల్ 1 2025, పేజీలు - 4 వేల:2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH



# రాయికోడ్ మండలంలో మొరం మాఫియా

**- యూసుఫ్ పూర్ మెటల్ రోడ్డుకు రాయికోడ్ నుండి మొరం తరలింపు**

**- మొరం తవ్వకలు చేస్తున్నారన్న పట్టించుకోని సంబంధితశాఖ అధికారులు**

**- అధికార పార్టీ నాయకులైతే అనుమతులు అక్కర్లేదా.?**

**- ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొట్టిస్తున్న అధికార యంత్రాంగం**

**- పిర్యాదు చేసిన పట్టించుకోని మైనింగ్, రెవెన్యూ, పోలీస్ అధికారులు**

**- అధికార పార్టీ నాయకులకు ఊడిగం కాస్తున్న సంబంధిత అధికారులు**




మనప్రజాప్రతినిధి//సంగారెడ్డి జిల్లా రాయికోడ్ :మండలంలో మొరం అక్రమ తవ్వకాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. ఒక ప్రాంతం నుండి ఇంకో ప్రాంతానికి తరలిస్తూ పబ్బం గడుపుతున్నారు.. మండలంలోని యూసుఫ్ పూర్ గ్రామానికి మెటల్ రోడ్డు మంజూరు కావడంతో అధికార పార్టీ నాయకులే కాంట్రాక్టర్లుగా మారి మొరం అనుమతులు లేకుండా అధికారుల అండదండలతో రాత్రి,పగలు మొరం తవ్వకాలు చేపడుతూన్నారు. మెటల్ రోడ్ల పేరిట పలు ప్రాంతాలకు మొరం తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండికి అధికార పార్టీ నాయకులు మరియు ప్రభుత్వ అధికారులు తెరలేపుతున్నారు.. ఇదే అదునుగా భావించి కొందరు మొరం మాఫియాను తలపిస్తూ దందాను మూడు పూవులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారు. మొరం మాఫియా రోజురోజుకు కొత్త రూపం దాల్చుతోంది. మైనింగ్ అనుమతులు లేకుండానే అడ్డగోలుగా మొరం అక్రమ తవ్వకాలు చేపడుతూ సహజ సంపదను కొల్లగొడుతూ భూగర్భజలాలను దెబ్బతిస్తున్నారు. మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లోని పరిసర అసైన్డ్ మరియు ప్రైవేటు భూములలో తవ్వకాలు జరుపుతూ లోతట్టు గొంతలను తలపిస్తున్నారు.



పలుమార్లు స్థానిక ప్రజలు రెవెన్యూ,పోలీస్ అధికారులకు సమాచారం ఇచ్చిన చుట్టంచూపుగా వెళ్లి రావడం, ఆ తరువాత మళ్ళీ మొరం తరలింపుపై సమాచారం అందించిన ఒక అధికారిపై ఇంకో అధికారి తోసేస్తూ నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరించడం పట్ల పలు అనుమానాలకు తావిస్తోంది.. పోలీసు రెవెన్యూ శాఖ అధికారుల మధ్య సమన్వయం లేకపోవడంతో అక్రమార్కులు ఆ శాఖకు ఇంత ఈ శాఖకు అంతా అని అప్పచెప్పి యధేచ్చగా కొనసాగిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. రెవెన్యూ, మైనింగ్ అధికారులు పగడ్బందీ చర్యలు చేపట్టకపోవడంతో రాత్రి పగలు తేడా లేకుండా అక్రమ దందా జోరుగా కొనసాగుతోంది. అక్రమ దందాలను అడ్డుకోవలసిన అధికారులు చోద్యం చూస్తున్నారు. మండలంలో రాజకీయ నాయకులతో పాటు మొరం మాఫియా కూడా జెసిబిలతో మొరం ఇష్టరాజ్యంగా తోడేస్తున్నారు. ట్రాక్టర్లతో మొరం తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. పట్టా భూమి, ప్రభుత్వ భూమి ఏదైనా మొరం తరలించాలంటే తప్పనిసరిగా రెవెన్యూ, మైనింగ్ శాఖ అధికారుల నుండి అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. కానీ అక్రమార్కులు అవేమీ పట్టించుకోకుండా ప్రభుత్వ అనుమతులను బేకార్ చేస్తూ భవన నిర్మాణాలకు, మెటల్ రోడ్లకు జెసిబి లతో అక్రమంగా మొరం తోడేస్తూ కొందరు అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. ఇంత జరిగినా అధికారులు చోద్యం చూస్తున్నారని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. మొరం తవ్వకాలతో ప్రభుత్వానికి ఆదాయానికి గండిపడుతున్న రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారని వాదనలు వినిపిస్తున్నాయి.. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి మండలంలో మొరం తవ్వకాలకు అడ్డుకట్ట వేయించి అలాగే సమాచారం అందించిన మొద్దు నిద్రలో ఉన్న మండల రెవెన్యూ అధికులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

